# విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి

**కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 19 : విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో అధిక ప్రాధాన్యం కల్పించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారులను తీర్చి దిద్దడానికి ఈ పోటీలను నిర్వహిస్తోందన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యమే కాకుండా విద్య, వ్యక్తిత్వ వికాసం, సంకల్ప శక్తిని అందిస్తాయని అన్నారు. వ్యక్తిగత విజయం కంటే ఒక జట్టుగా కలిసి పనిచేయడం చాలా ముఖ్యం అన్నారు. ప్రస్తుతం ఒత్తిడి నుంచి ఉపశమనం కోసం క్రీడలు ఎంతో దోహద పడుతాయన్నారు. ప్రతి ఒక్కరూ ఇష్టమైన క్రీడలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పొ, వీరబ్రహ్మాచారి, డీఈవో రవీందర్‌రెడ్డి, జిల్లా క్రీడల అధికారి జ్యోతి, ఎమ్మార్వో భగవాన్‌రెడ్డి పాల్గొన్నారు.


క్రీడాకారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**జిల్లా స్థాయి హాకీ జట్టు ఎంపికలు**

కేసముద్రం : సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా జిల్లా హాకీ జట్టు ఎంపిక కోసం కేసముద్రం స్టేషన్ హైస్కూల్‌లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో క్రాంతి మాట్లాడుతూ పోటీల్లో 60 మంది క్రీడాకారులు పాల్గొనగా ప్రతిభ కబరిచిన 20 మందిని జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. హెచ్ఎం రాజు, పీఈటీలు కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, సుంకరి రవి, ప్రవీణ్, సందీప్ పాల్గొన్నారు.

## రైతులకు పూర్తి రుణమాఫీ కోసం ఐక్య పోరాటం

**రైతు రిలే దీక్షకు ప్రజా సంఘాల మద్దతు**


దీక్షకు మద్దతు పలుకుతున్న నాయకులు

కురవి, డిసెంబర్ 19 : రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ పూర్తి స్థాయిలో పంట రుణమాఫీ చేసేవరకూ ఐక్యంగా పోరాటం చేస్తామని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ భీమా నాయక్, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామి, గిరిజన సామాజిక చైతన్య కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ కిషన్ నాయక్ అన్నారు. కురవిలోని గుడి సెంటర్‌లో దళిత రైతు బేతమళ్ల సహదేవ్ ఆధ్వర్యంలో చేపట్టిన రైతు కన్నీటి రిలే నిరాహార దీక్ష గురువారానికి ఐదో రోజుకు చేరింది. దీక్షకు ఎల్‌హెచ్‌పీఎస్, ఎరుకల సంఘం, దివ్యాంగుల సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 33 శాతం రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు. ఇప్పటికైనా రుణమాఫీ చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు కిషన్ నాయక్, దివ్యాంగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాలు నాయక్, వివిధ పార్టీల మండల అధ్యక్షులు బద్రి గౌడ్, బూర్గుల ఉపేందర్, దళిత సంఘం నాయకులు కిన్నెర మల్లయ్య, తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా ఇన్‌చార్జి కట్ట పాపయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కుంభం ప్రశాంత్, జిల్లా యూత్ అధ్యక్షుడు కోట ఎల్లేశ్, ప్రధాన కార్యదర్శి నిమశెట్టి మహేశ్, నాయకులు పేరం బక్కయ్య, మాల జర్నలిస్ట్ సంఘం నాయకులు బేతమళ్ల అశోక్, కొప్పుల శ్రీనివాస్, సీపీఐ గ్రామ కార్యదర్శి తురక రమేశ్, ఉద్యమకారుడు బాదావత్ భాస్కర్ పాల్గొన్నారు.

## మాల మహానాడు నేతల ముందస్తు అరెస్టు

కేసముద్రం/నెల్లికుదురు, డిసెంబర్ 19 : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు నాయకులు చేట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా ఆ సంఘం నాయకులను పోలీసులు గురువారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కేసముద్రంలో అరెస్టయిన వారిలో జిల్లా ఉపాధ్యక్షుడు బెజ్జం ప్రేమ్‌కుమార్, నాగెల్లి సుధీర్, పప్పుల అంజి, వెంకటేశ్, శ్రీనివాస్, దాసరి సాయిలు, వెంకన్న ఉన్నారు. అలాగే, నెల్లికుదురులో అరెస్టయిన వారిలో జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్, దాసరి ప్రకాశ్, మాల జర్నలిస్టు ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షుడు బొడ్డు అశోక్, ప్రచార కార్యదర్శి చదల యాకాంతం, మాదరి ప్రశాంత్, మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్ ఉన్నారు.

**జీఎంపీఎస్ నాయకులు..**

గార్ల : చలో హైదరాబాద్ కార్యక్రమం నేపథ్యంలో జీఎంపీఎస్ నాయకులను పోలీసులు గురువారం ఉదయం ముందస్తుగా అరెస్టు చేశారు. కార్యక్రమంలో జీఎంపీఎస్ నాయకులు ఇమ్మడి గోవింద్, గిరిజన సంఘం నాయకులు భూక్యా హరి నాయక్, కేవీపీఎస్ నాయకులు చింత ఎల్లయ్య పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు


అవగాహన కల్పిస్తున్న డీఏవో విజయనిర్మల

తొర్రూరు, డిసెంబర్ 19 : వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు సాధించవచ్చని డీఏవో విజయనిర్మల అన్నారు. గురువారం మండలంలోని వివిధ ఎరువుల షాపులను తనిఖీ చేయడంతో పాటు డ్రమ్ సీడర్ విధానంలో వరి సాగుపై రైతులకు ఆమె అవగాహన కల్పించి మాట్లాడారు. రైతులు వ్యవసాయ రంగంలో యాజమాన్య పద్ధతులతో పాటు మంచి మెళకువలను పాటిస్తూ దిగుబడులు సాధించాలని సూచించారు. డ్రమ్ సీడర్ విధానంతో ఖర్చులు తగ్గడంతో పాటు మంచి ఆరోగ్య వంతమైన పంటలను పొందవచ్చన్నారు. షాపు యాజమాన్యాలు రైతులు కొనుగోలు చేసిన ప్రతి దానిపై రసీదులను తప్పక అందించాలన్నారు. నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏవో భాస్కర్, ఏఈవో వినయ్‌శర్మ, రైతులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలను కాలిస్తే రైతులకు నష్టం

గూడూరు, డిసెంబర్19 : వరి కొయ్యలను కాలిస్తే రైతులు నష్టపోతారని జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల, ఏవో అబ్దుల్ మాలిక్ అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వరికొయ్యలను కాల్చడం వలన భూమిలో నైట్రోజన్, పాస్పరస్, పొటాషియం వంటి పోషకాలు నశించిపోతాయన్నారు. కీటకాల అవశేషాలు పెరిగి వ్యాధులు అభివృద్ధి చెందుతాయని చెప్పారు. వరికొయ్యలను నివారించేందుకు ఎస్ఎస్‌పీ వాడాలని, రోటర్ వేటర్ ఉపయోగించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**


★Wanted Teachers to Teach Science from II to VII purely English Medium, Come with Resume. Timings 9.00am to 3.00pm, Kothur, HNK. Cell: 6305686228, 9293920935
NTW-7707

★Next V.V. Marketers we are hiring Marketing Executives for solar Company experience & Freshers can also apply Quali: Degree/IT/Diploma. Cont: 9618290901
NTW-15302

**CHANGE OF NAME**

I, MAHENDAR KARRA, S/o. Dasharatham Karra, Age: 45 Yrs. Occ: Agriculture, R/o. H.No. 2-111, Mulkapally Village, Mogullapally Mandal, Jayashankar Bhupalpally District. TS. Pin: 506366. I have changed my name MAHENDAR KARRA to KARRA MAHENDAR REDDY. should be considered for all Records & Transactions.
- KARRA MAHENDAR REDDY

**PLOTS FOR SALE**



★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎలక్ట్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

## శాంతి భద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యం : ఎస్పీ

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 19 : శాంతి భద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా పోలీసు అధికారులు పని చేయాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్‌లో టియర్ స్మోక్ గ్యాస్‌పై మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అవాంఛనీయ ఘటనలు, గొడవలు, ప్రజలకు ఇబ్బంది పెట్టేలా ధర్నాలు జరిగినప్పుడు శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసులు ఎలా విధులు నిర్వర్తించాలనే దానిపై అవగాహన కల్పించారు. గుంపులను ఎలా చెదర గొట్టాలి, వారిని ఎలా అదుపులో ఉంచాలనే అంశాలపై మాక్ డ్రిల్, మాబ్ ఆపరేషన్ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు హతిరాం, ఎస్సై తహెర్ బాబా పాల్గొన్నారు.

## ఏఈవో కల్యాణ్ సస్పెన్షన్

కురవి, డిసెంబర్ 19 : మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజ్) వ్యవసాయ విస్తరణాధికారి(ఏఈవో) బానోత్ కల్యాణ్ గురువారం సస్పెండ్ అయ్యాడు. గ్రామానికి చెందిన ముగ్గురు రైతుల నుంచి రూ.13లక్షల బీమా సొమ్మును ఏఈవో తన ఖాతాలోకి మార్చుకున్న విషయంలో ఆయా రైతుల కుటుంబసభ్యులు వ్యవసాయాధికారులకు ఫిర్యాదు చేశారు. విచారణ జరిపిన అధికారుల నివేదిక ఆధారంగా ఆయనను సస్పెండ్ చేస్తూ వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపీ ఉత్తర్వులు జారీ చేశారు.


సిబ్బంది కిట్లను తనిఖీ చేస్తున్న డీఎస్పీ కృష్ణకిశోర్

## సీరోలు స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీ

కురవి(సీరోలు), డిసెంబర్ 19 : సీరోలు మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను తొర్రూరు డీఎస్పీ కృష్ణకిశోర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. సిబ్బంది కిట్‌లను తనిఖీ చేశారు. శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట మరిపెడ సీఐ రాజ్‌కుమార్ గౌడ్, సీరోలు ఎస్సై నగేశ్, సిబ్బంది ఉన్నారు.

## ఉరేసుకుని ఒకరి ఆత్మహత్య

నెల్లికుదురు, డిసెంబర్ 19 : కడుపునొప్పి భరించలేక ఉరివేసుకుని ఒకరు ఆత్మహత్య చేసుకున్నారు. ఎస్సై చిర్ర రమేశ్ బాబు కథనం ప్రకారం.. మండలంలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన సిద్ధబోయిన కృష్ణ(45) ఐదేళ్లుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఎన్ని దవాఖానలు తిరిగినా ఫలితం లేదు. ఈ క్రమంలో బుధవారం అర్ధరాత్రి ఇంటి ముందు రేకుల షెడ్‌లో తాడుతో ఉరి వేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించే సరికి మృతిచెంది ఉన్నాడు. మృతుడి భార్య ఉపేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

**చిట్యాలలో యువతి..**

పెద్దవంగర : ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని చిట్యాలలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు, స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఈదురు లావణ్య(22) ఉరి వేసుకుంది. ఆమె మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.


కందకాలు తవ్విస్తున్న రెవెన్యూ సిబ్బంది

## కందకాలు పూడ్చితే చర్యలు

నెల్లికుదురు, డిసెంబర్ 19 : ఆకేరు వాగు నుంచి ఇసుక రవాణా అరికట్టేందుకు తీయించిన కందకాలను ఎవరైనా పూడ్చితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ కే రాజు హెచ్చరించారు. మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి శివారులో గురువారం గిర్దావర్, రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో జేసీబీతో కందకాలను తవ్వించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కందకాలను పూడ్చడానికి ఎవరైనా యత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## మహిళల భద్రతే షీ టీం లక్ష్యం

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 19 : మహిళల భద్రతే ప్రధాన లక్ష్యంగా షీ టీం పనిచేస్తున్నదని షీ టీం ఎస్సై సునంద అన్నారు. గురువారం పట్టణంలోని అక్షర కాన్సెప్ట్ స్కూల్‌లో హ్యూమన్ ట్రాఫింగ్, మహిళ భరోసాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీ టీం సిబ్బంది అరుణ, పార్వతి, రమేశ్, జ్యోత్స్న పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి


దీక్షలో మద్దతుగా కూర్చున్న రామ్మోహన్ రెడ్డి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 19 : సీఎం రేవంత్‌రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను వెంటనే నిలబెట్టుకోవాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మార్వో సెంటర్‌లో నిర్వహిస్తున్న ఉద్యోగుల దీక్ష కార్యక్రమానికి ఆయన సంఘీభావం తెలుపుతూ మాట్లాడారు. 18 ఏళ్లుగా చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్నారని, వారిని వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వీరన్న పాల్గొన్నారు. అలాగే, బార్ అసోసియేషన్ నాయకులు కూడా సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతు, సంఘీభావం తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కీసన పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించి న్యాయం చేయాలన్నారు. అలాగే, జిల్లా దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రుల సంఘం అధ్యక్షుడు సురేందర్ కూడా సంఘీభావం తెలియజేశారు. మానసిక దివ్యాంగ పిల్లలపై ఐఆర్పీలు ప్రత్యేక శ్రద్ధ వహించే వారని, వారు సమ్మెలో ఉండడం వల్ల పిల్లలు ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు.

# ఏఎన్ఎంలపై ప్రభుత్వం ద్వంద్వవైఖరి


నిరసన తెలుపుతున్న ఏఎన్ఎంలు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 19 : ఏఎన్ఎంలపై రాష్ట్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నదని తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ ప్రతినిధి సునీత అన్నారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని ఎమ్మార్వో సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 20 ఏండ్లుగా వైద్య ఆరోగ్య శాఖలో ఏఎన్ఎంలు వెట్టి చాకిరి చేస్తున్నారని, ప్రభుత్వం కొత్తగా రాత పరీక్ష విధానం తీసుకుని వచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నదన్నారు. గతంలో పారామెడికల్ సిబ్బందిని ఎలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేశారని, అలాగే, ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# రైల్వే పనులు వేగంగా పూర్తి చేయాలి

**డీఆర్ఎం భర్తేశ్ కుమార్ జైన్**


డోర్నకల్‌లో రైల్వే క్వార్టర్స్ ప్రారంభిస్తున్న డీఆర్ఎం

మహబూబాబాద్ రూరల్/డోర్నకల్, డిసెంబర్ 19 : మానుకోట రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డీఆర్ఎం భర్తేశ్ కుమార్ జైన్ అధికారులను ఆదేశించారు. రైల్వే స్టేషన్‌లో అమృత్ మహోత్సవ్ ప్రోగ్రాం కింద నిర్వహిస్తున్న పనులను గురువారం సాయంత్రం అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. మొదటి నెంబర్ ప్లాట్‌ఫామ్‌లో ప్రయాణికుల కోసం నిర్మించిన వెయిటింగ్ హాల్‌ను ప్రారంభించారు. స్టేషన్‌లో గదుల నిర్మాణం, మురుగుదొడ్లు, ప్రయాణికులకు అందిస్తున్న వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. రైల్వే స్టేషన్ మొత్తం పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అలాగే, డీఆర్ఎం భర్తేశ్ కుమార్ జైన్ డోర్నకల్ జంక్షన్‌లో కూడా పర్యటించి, నూతనంగా నిర్మించిన టైప్-2, టైప్-3 రైల్వే క్వార్టర్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ థర్డ్ లైన్ నిర్మాణానికి సురక్షితమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. డిసెంబర్‌లో నాన్ ఇంటర్ లాగింగ్‌ను మొటమ్రిలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రన్నింగ్ రూమ్‌లో కిచెన్, డైనింగ్ హాల్, రిసెప్షన్ రూమ్‌లను తనిఖీ చేశారు. మాజీ డీఆర్‌సీసీ మెంబర్ ఖాదార్, ప్రముఖ వ్యాపార వేత్త మహేందర్ కుమార్ జైన్ తదితరులు డీఆర్ఎంను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ డీవోఎం సురేశ్‌రెడ్డి, సీనియర్ డీసీఎం బాలాజీ కిరణ్, సీనియర్ డీఎన్ రామారావు, సీనియర్ డీఈఈ ప్రసాద్ పాల్గొన్నారు.

## 'దత్తత పేరుతో పిల్లలను అమ్మొద్దు'

గూడూరు, డిసెంబర్ 19 : దత్తత పేరుతో పిల్లలను అమ్ముకోవడం చట్టరీత్యా నేరమని ఎంపీడీవో వీరస్వామి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో పిల్లల దత్తతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపిల్లలను చట్టవిరుద్ధంగా దత్తత ఇస్తే జైలు శిక్ష, జరిమాన విధిస్తారన్నారు. చట్ట ప్రకారం దత్తత ప్రక్రియ చేసుకోవాలని సూచించారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంపీవో సత్యనారాయణ, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై నేటి నుంచి గ్రామసభలు

నర్సింహులపేట, డిసెంబర్ 19 : మండల వ్యాప్తంగా 22 గ్రామాల్లో ఏడాది పాటు జరిగిన ఉపాధి హామీ పనులపై శుక్రవారం నుంచి గ్రామాల్లో సామాజిక తనిఖీలు నిర్వహించనున్నట్లు ఎస్ఆర్‌పీలు కొమురయ్య, కుమార్ తెలిపారు. మండల వ్యాప్తంగా జరిగిన పనులపై రెండు విడుతలుగా సామాజిక తనిఖీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇద్దరు ఎస్ఆర్‌పీలు, 11 మంది బీఆర్‌పీల ఆధ్వర్యంలో తనిఖీలు ఉంటాయని, వారికి ప్రజలు సహకరించాలని కోరారు

## స్కూల్‌కు సౌండ్ సిస్టం అందజేత

దంతాలపల్లి, డిసెంబర్ 19 : మండలంలోని కుమ్మరికుంట్ల జడ్పీహెచ్ఎస్‌కు ఎన్ఆర్ఐ ఎస్‌జీఎఫ్ యూత్ అమెరికా ఆధ్వర్యంలో రూ.20వేల విలువ గల మూడు గ్రీన్ బోర్డులు, సౌండ్ సిస్టం, మౌత్‌ను గురువారం హెచ్ఎం వెంకట్‌రాజయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులను అభినందించారు.


గణిత సింబల్ ఆకారంలో పిల్లలు

## విద్యార్థులకు రంగుల పోటీలు

దంతాలపల్లి, డిసెంబర్ 19 : భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు రంగుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణితం ప్రాముఖ్యతను తెలుపుతూ వివిధ భంగిమలో కూర్చొని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం వేణుమాధవ్‌రెడ్డి పాల్గొన్నారు

# 'అమిత్ షా రాజీనామా చేయాలి'

మహబూబాబాద్ రూరల్/నర్సింహులపేట, డిసెంబర్ 19 : అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని దళిత గిరిజన ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మహబూబాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకుడు గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో నిండు సభలో అంబేద్కర్‌ను అవమానించడం దారుణమన్నారు. కార్యక్రమంలో భీమా నాయక్, దుడ్డెల రామ్మూర్తి, సంజీవరావు, గోపీ, ఐలయ్య పాల్గొన్నారు. అలాగే, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. లాలయ్య, వెంకన్న, ఆనంద్, మచ్చ వెంకన్న పాల్గొన్నారు. నర్సింహులపేటలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్, నాయకులు జాటోత్ సురేశ్, పరశురాములు, చందులాల్, కిషన్, రమేశ్ పాల్గొన్నారు.


మహబూబాబాద్ రూరల్ : నిరసన తెలుపుతున్న దళిత, గిరిజన ప్రజాసంఘాల నాయకులు


నర్సింహులపేట : అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కేవీపీఎస్ నాయకులు


ఆశీర్వదిస్తున్న మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

## వధూవరులకు ఆశీర్వాదం

చిన్నగూడూరు (మరిపెడ) డిసెంబర్19 : మరిపెడ మున్సిపల్ కేంద్రానికి చెందిన ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి కుమారుడి వివాహ నిర్చితార్థ వేడుకలు హైదరాబాద్‌లో గురువారం జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోత్ కవిత, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై వారిని ఆశీర్వదించారు. జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, రవిచంద్ర, శ్రీనివాస్, ఆయూబ్‌పాషా, హరిత పాల్గొన్నారు.

## 'పది'లో ఉత్తీర్ణత సాధించాలి : డీఈవో

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 19 : కస్తూర్బా విద్యార్థినులు పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని డీఈవో రవీందర్‌రెడ్డి సూచించారు. గురువారం పట్టణంలోని ధర్మన్న కాలనీ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో మిత్ర వాకర్స్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు పదో తరగతి స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు. ప్రతి విద్యార్థి వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిత్ర వాకర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారుడు సంకా బద్రినారాయణ, జీసీడీవో విజయకుమారి, హరికృష్ణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్

డోర్నకల్, డిసెంబర్ 19 : విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎన్‌సీఈఆర్‌టీ అబ్జర్వర్ కొండల్‌రావు అన్నారు. గురువారం మన్నెగూడెం జడ్పీహెచ్ఎస్‌ను ఎన్‌సీఈఆర్‌టీ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. ఉపాధ్యాయులు చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో ఏఎంవో ఆజాద్ చంద్రశేఖర్, ఎంఈవో ఆంగోత్ లక్ష్మా, కాంప్లెక్స్ హెచ్ఎం రుక్మాంద రావు, హెచ్ఎం విత్తనాల సుధాకర్ పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 15 గొర్రెలు మృతి

**మూడింటికి తీవ్రగాయాలు**


గొర్రెలను చూపుతున్న కాపరి యాకయ్య

చిన్నగూడూరు, డిసెంబర్ 19 : ఊరకుక్కల దాడిలో 15 గొర్రెలు మృతి చెందగా మూడు గొర్రెలకు తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన ఉగ్గంపల్లిలో గురువారం చోటు చేసుకుంది. గొర్లకాపరి చిత్తరి యాకయ్య కథనం ప్రకారం.. గ్రామ శివారులోని రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద గల ముత్యాలమ్మబోడుపై ఏర్పాటు చేసిన గొర్ల దొడ్డిపై ఉదయం ఊరకుక్కల మంద ఒక్కసారిగా దాడి చేసినట్లు తెలిపారు. దీంతో 15 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా మరో మూడు గొర్లు తీవ్రంగా గాయపడినట్లు యాకయ్య తెలిపారు. వీటి విలువ రూ.1.20లక్షలు ఉంటుందని పరిహారం అందించాలని కోరారు. కాగా, ఘటన స్థలికి వెటర్నరి వైద్యుడు రామచంద్రు వెళ్లి పరిశీలించారు.

## స్కానింగ్ సెంటర్లు నిబంధనలు పాటించాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 19 : ప్రైవేట్ దవాఖానలో స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మురళీధర్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారం వ్యవహరించిన స్కానింగ్ సెంటర్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు. కేంద్రాలకు వచ్చే గర్భిణుల పేర్లు, చిరునామాలు కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు.

## సీఆర్టీల నిరసనకు మద్దతు


నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

కురవి, డిసెంబర్ 19 : ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతుగా కురవి మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు గురువారం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 2100 మంది కాంట్రాక్టు ఉపాధ్యాయులకు మినిమమ్ టైం స్కేల్(హైకోర్టు తీర్పు మేరకు) వర్తింపజేయాలని, 61ఏళ్ల వరకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతి నెలా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం బాబు, హెచ్‌డబ్ల్యూవో ఎం సునీత, రవి, మంగీలాల్, ధర్మ, బాలరాజు, శారద, గోవర్ధన్, శ్రీను, నాగమణి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం

తొర్రూరు, డిసెంబర్19 : ఆర్టీసీ తొర్రూరు డిపోలో శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మేనేజర్ పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. డిపో పరిధిలోని గ్రామాల్లోని ప్రజలు ఆర్టీసీ బసు సేవలు, సమస్యలు, సూచనలు, సలహాలు తెలియజేయవచ్చని పేర్కొన్నారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు 99592 26053 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

## కుట్టు మిషన్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 19 : మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పేద నిరుద్యోగ మైనార్టీ మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా ఉచిత కుట్టు మిషన్లను అందజేయనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి బీ శ్రీనివాస్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల మహిళలు ఈ నెల 31 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, అనాథలు, వితంతవులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మైనార్టీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## గూడ్స్ రైలులో ఆర్మీ వాహనాలు



కేసముద్రం : ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల నుంచి పంజాబ్‌లోని అమృత్‌సర్‌కు గూడ్స్ రైలులో ఆర్మీ వాహనాలు వెళుతున్నాయి. ఈ క్రమంలో రైలు కేసముద్రం రైల్వే స్టేషన్‌లో నిలిచిపోయింది. ఇదే సమయంలో వివిధ ప్రాంతాలకు వెళ్లడానికి స్టేషన్‌కు వచ్చిన ప్రయాణికులు, స్థానికులు ఆసక్తిగా వాటిని తిలకించారు.